కాలాన్ని సరిగ్గా ఆ దేవుని పనికోసం అనగా మన పరలోక ప్రాప్తికోసం ఉపయోగిస్తే మనకూ, మన కుటుంబానికి, మన దేశానికి ఆఖరున నిన్ను, నన్ను, అందరిని కన్న తండ్రియైన దేవునికికూడా ఎంతో మేలు చేసినవారము అవుతాము. ఆలోచించు సోదరీ! సోదరా! గొప్పలకోసం అప్పులు చేసి తిప్పలుపడి బర్త్‌డే చేస్తున్నారు నేడు చాలామంది. ఈ పార్టీలలో తిని, తాగి, తందనాలాడి, మోటార్ సైకిళ్ళమీద స్పీడ్‌గా వెళ్ళి స్నేహితులతో సహా ఆక్సిడెంట్‌లలో మరణిస్తూ కడుపుకోతను మిగిలిస్తున్నారు. హేరోదు రాజు పుట్టుక దినం కానుకగా బాప్తిస్మమిచ్చు యోహాను గారి తల తెగింది గుర్తు చేసుకోండి. కాబట్టి జన్మదినాలు, మరణ దినాలు, పెళ్ళిరోజులు, జ్ఞాపకార్థాలు వేటిని గూర్చి మానవ ధర్మశాస్త్రంలో కూడా చెప్పలేదు. ఎప్పటికైనా దేవుని వాక్యమైన సత్యానికే (క్రీస్తుయేసుకే) విజయమని మరువకండి (**సత్యమేవ జయతే:**)

ఇంకా ఎన్నివేల సంవత్సరాలకైనా కూడా శాస్త్రవేత్తలు, మేధావులు, ఇంకా ఎవ్వరైనా తెలుసుకోలేని ఇలాంటి ఎన్నో నిగూఢమైన సంగతులను దేవుడు తన పిల్లలైన వారికోసం ఎన్నో వేల సంవత్సరాల క్రితమే తన మాటలను (దేవోక్తులను) పరిశుద్ధ గ్రంథమని పిలువబడే బైబిల్‌లో (లేఖనాలలో) వ్రాయించి, ఆ తర్వాత వాటిని ముద్రించి భావితరాల కోసం భద్రం చేశాడు. వాటిని తెలుసుకొని, గ్రహించి వాటి ప్రకారం ప్రవర్తించి దేవునితో పాటు దేవలోకం లేకా పరలోకంలో నిత్యమూ ఆనందంతో జీవించాలనే ఆశ, ఆశయం, తపన కలిగిన వారు మాత్రమే ఈ క్రింది చిరునామాలలో ఎళ్ళవేళలా సంప్రదించగలరు.

---

**డా॥ బొంకూరి జాన్** , **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బైబిల్ టెక్నాలజి హైదరాబాద్,**
**దేవాలయాలు దేవుణ్ణి ప్రార్థించే స్థలం**, HAL, రాఘవేంద్రకాలని,
IOC పెట్రోల్‌బంక్ వెనుక, సుచిత్ర జంక్షన్ దగ్గర, కుత్బుల్లాపూర్, హైదరాబాద్- 67,
ఫోన్ : 040-20000700, సెల్ : +91 9440142887,
web: www.bibletechnology.net,
ww.instituteofbibletechnology.com
E-mail : bibletechnology@gmail.com
J. Ravi Cell : 9440792192, 9676744233 / 9959372221

**కులం కుళ్ళు - మతం మత్తు - ధనం దగా**
**మనిషి మాయ - దేవుడే దిక్కు-యేసే మార్గం**






**నేటి** అత్యాధునిక ప్రపంచంలో ఏ దేశంలో చూసినా ప్రజలు వారితోపాటు వారి బంధువుల యొక్కయు, నాయకుల, అభిమానుల, అధికారులయొక్కయు జన్మదినం (జయంతి) మరణదినం (వర్ధంతి)లను ఘనంగా స్మరించడం కొన్నిచోట్ల తూతూ మంత్రంగా జరుపడం అలవాటు, మరియు సరికొత్త ఫ్యాషనైపోయింది. అలాగే ఎవరికి వారు తాము నమ్మిన దేవుళ్ళకికూడా జయంతి, వర్ధంతులను ప్రతి సంవత్సరం జరిగించడం సర్వసాధారణ విషయం. ఈ మధ్య చర్చీలకు, చర్చి బిల్డింగులకు, సంస్థలకు, ప్రభుత్వాలకు కూడా పుట్టిన రోజులు (ఆనివర్సరీ) జరిపించడం అందరికి తెలిసిన విషయమే. మనం పుట్టించిన వాటికి పుట్టినరోజు, పెళ్ళిరోజు, చావురోజులు చేయడం సబబేమో

గాని మనల్ని పుట్టించిన వాడికి కూడా పుట్టినరోజు పండుగ చేయడం విడ్డూరంగా లేదా! అందుకే దేవుళ్ళను గూర్చి మరియు మనం పుట్టించిన వాటిని గూర్చి ఆలోచించేముందు వీటికి కేంద్రబిందువు, మనుష్యులమైన మన గురించి ఆలోచించడమే మంచిది. మనిషి జన్మ అద్వితీయం, అనన్య సామాన్యమైనది, బ్రతుకు అమూల్యమైనది, నరుడి జీవన విధానం అద్భుతం, అగమ్యగోచరమైనది. తనకన్నా ముందు పుట్టిన ఈ ప్రకృతి నుండి తీయబడిన శరీరాన్ని ధరించుకొని అదే ప్రకృతిపై పెత్తనం చెలాయించటమనేది నిజంగా అదృష్టం. నేడు కూడా ఎవరికి అంతుపట్టని అపురూపమైన ఈ శరీరాన్ని మనిషి ధరించుకోవటానికి వెనుక ఎంతటి పోరాటం జరిగిందో ఒకసారి ఆలోచిస్తే మతిపోతుంది.

ఉదాహరణకు ఒక మామిడి చెట్టును చూద్దాం. దాని పూతకాలంలో ఆకులే కనపడనంతగా కోట్ల సంఖ్యలో పూవు పూస్తుంది. కాని ఆ పువ్వు అంతా కాయలుగా మారతాయా? ప్రకృతి ప్రభావంతో ఎన్నో లక్షల పూలు నేల రాలిపోగా వేల సంఖ్యలో పిందెలుగా మారుతాయి. ఆ పిందెలు కూడా ఎన్నో అరిష్టాలను ఎదుర్కొని వందల సంఖ్యలో మాత్రమే కాయలుగా నిలుస్తాయి. అవన్నయినా పండ్లు అవుతాయా అంటే లేదే? ఎన్నో కారణాల చేత చాలా కాయలు నేలరాలిపోగా లెక్కపెట్టే సంఖ్యలో కొన్ని మాత్రమే పండ్లుగా మారుతాయి. ఇలాగే ఇప్పుడు నరుల పుట్టుకనుగూర్చి సత్యముతో వాస్తవంగా ఆలోచిద్దాం. పరిశుద్ధ వివాహంలో ఒకటైన దంపతులు దేవుని ఆజ్ఞ–ఆశీర్వాదం ప్రకారం ఒకరికొకరు కలుసుకొన్నప్పుడు పురుషుని నుండి కోట్లాది జీవకణాలు (ఎక్స్–X, వై–Y క్రోమోజోములు) స్త్రీ గర్భంలోనికి వెలుతాయి. అయితే వారు కలుసునకొన్న ప్రతిసారి అవన్నీ స్త్రీ అండాశయంలోనికి ప్రవేశించి పిండముగా మారతాయా? లేదే, ప్రతిసారి కొన్ని కోట్ల కణాలు నేల రాలిపోతాయి. ప్రతీనెల స్త్రీ అండం కూడా నేల రాలిపోతుంది. ఇలా ఎన్నో సంవత్సరాల తరబడి పిల్లలు పుట్టని భక్తికలిగిన దంపతులుకూడా ఎందరో ఉన్నారు. ఎప్పుడో ఒకసారి దైవ సంకల్పాన్నిబట్టి మాత్రమే స్త్రీ కణం (అండం)తో ఒక పురుష కణం (ఎక్స్ గాని వై గాని) మాత్రమే కలుసుకొని ఫలదీకరణం చెంది పిండంగా మారుతుంది. అది ఆడ లేక మగ పిల్లలు కావచ్చు అదే నీవు–నేను ధరించుకొన్న ఈ ఆకారం. మనకన్నా ముందు, వెనుకాల ఎంత మంది తల్లి గర్భంనుండే నేలరాలిపోయారో పిందెలు, కాయలు రాలినట్లుగా అని ఆలోచిస్తే ఒళ్ళు జలదరిస్తుంది. ఇలా



ఎంతో గట్టి పోటీని తట్టుకొని ఎంతో పోరాటంతో అమ్మ కడుపులోంచి బయటి ప్రపంచానికి వచ్చాం. ఆ తర్వాత గూడా ఎన్నో ఆటు –పోట్లు (రోగాలు – ప్రమాదాలు) తట్టుకొని ఈ రోజు ఇలా బతికి బట్టకట్టగలుగుతున్నాం అంటే ఆశ్చర్యంగా లేదూ. అందుకే "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" (కీర్తన 139:14, యోబు 10:9,10,28:5) అని దేవుడు తన కుమారులైన దావీదు మరియు యోబుద్వారా పలికించిన దేవోక్తులు అక్షర సత్యం.

ఈనాడు భూ సంబంధియైన ప్రతి మనిషి దేవునిని ఆయన జ్ఞానాన్ని వదిలి ఆధునిక విజ్ఞాన శాస్త్రం (సైన్సు) వెంబడి పరుగులుతీస్తున్నాడు. నిజంగా ఏ మానవ జ్ఞానం లేక శాస్త్రం తల్లి గర్భంలో మన శరీరాన్ని నిర్మించగలదో జాగ్రత్తగా ఆలోచించండి. మానవుని కంటికి కనపడని ఈ సూక్ష్మ కణాలు శాస్త్రవేత్తలు తెలుసుకోలేని (ప్రసంగి 11:5) విధమైన కణాల, విభజనతో అవయవాల సమ్మేళనమై అందమైన ఆకారంగా మారుతున్నది. ఈ అవయవాలను దేవుడే (1కొరింథీ 15:37,38) తల్లి గర్భంలో తయారుచేస్తున్నాడు. ఈనాడు కేవలం శాస్త్రాన్ని మాత్రమే నమ్ముకున్న మనుషులు మన శరీరంలో కాలుపోతే కృత్రిమ కాలు అమర్చాలే తప్ప ఒరిజినల్ కాలు తయారు చేయలేరు. ఇంకా కన్ను, కిడ్నీ, గుండె ఇలా ప్రతి అవయవం దేవుడే తయారు చేసిన ఇంకొకరి శరీరంలోంచి తీసి మనకు అమర్చాలే తప్ప వేరేగతి లేదు. లేకుంటే ప్రతిదాన్ని వ్యాపారంగా మార్చే నరులు ఈ పాటికే **"అవయవాలు అమ్మబడును"** అని ఎన్నో దుకాణాలు తెరిచేవారు. నిజంగా మానవ ఆకార నిర్మాణం దేవుడు మాత్రమే చేశాడని, చేయగలడని చాలెంజ్‌గా చెప్పే ఈ విషయాన్ని ఓసారి గమనించండి. నేటి ప్రపంచంలో ఎన్నో కోట్ల మంది మనుషులున్నారు. వాళ్ళను జాగ్రత్తగా చూస్తే అందరికి అవే స్థానాల్లో ముక్కు, నోరు... ఇలా కనబడిన, కనబడని అవయవాలతో అందరూ ఒక్కటిగానే ఉన్నట్లనిపించినా ఒక్కటిగా ఉండరు. కడకు కవలపిల్లలైనా ఎక్కడో ఒక చోట చిన్న తేడా ఉంటుంది. అయితే "మనుష్యులందరూ ఆయన (దేవుని) సృష్టికార్యములను తెలుసుకొనునట్లు ప్రతి మనుష్యుని చేతిని బిగించి ఆయన ముద్ర వేసియున్నాడు." (యోబు 37:7). నేటి ప్రపంచ జనాభా సుమారు 750 కోట్లు. ప్రతి వారి చేతి వేలిముద్రను పరిశీలించినట్లయితే ఏ ఒక్కరి వేలిముద్ర మరొకరి వేలిముద్రతో సరిపోదు.

అదే దేవుడిచ్చిన మానవ శరీరంయొక్క ప్రత్యేకత అని సకల శాస్త్రాలకు నిలయమైన ఈ ప్రకృతిని పుట్టించిన బైబిల్ అనబడిన దేవుని వాక్యం ఏనాడో చెప్పిన వాస్తవం. దేవుని ధర్మశాస్త్రం (బైబిల్) భూలోకాన్ని సృష్టిస్తే అందులో పుట్టినవాటిని చూసి మనిషి ఎన్నో శాస్త్రాలను పుట్టిస్తున్నాడు. అయితే మానవ మతినుండి పుట్టిన ఏమతమైనా, శాస్త్రమైనా, జ్ఞానమైనా, నూటికి నూరుపాళ్ళు ఎప్పుడు కరెక్టుకాదు. ఎందుకంటే మనిషి మనస్సు చెంచలమైనది.

నేటికి మరెన్నటికైనా భూలోకంలోని సర్వమానవులు ప్రతిఒక్కరు ఎదో ఒక ప్రాంతంలోనో, దేశంలోనో, ఇంట్లోనో, ఆసుపత్రిలోనో మనుష్యుల సమక్షంలోనే పుట్టుచున్నాం అనుకొని తమ పుట్టిన తేదిని గంటలు, నిమిషాలతో సహా వ్రాయించుకొని దాని ప్రకారం పేరుపెట్టుకొని జాతకాల పిచ్చితో ప్రతి రోజులేవగానే దిన, వార, మాస ఫలాలు పేపర్లలో చూసుకొని మురిసిపోతున్నారు. నిజంగా లోకం అంతా నమ్ముకొనుచున్న ఈ జన్మదినం శాస్త్రప్రకారం కరెక్టేనా? మనుష్యులు వ్రాసిన చట్టాలను, గ్రంథాలను అడిగితే వారి ఆలోచనల ప్రకారం వ్రాస్తారు గనుక ఒకరు వ్రాసింది మరొకరితో సరిపోదు. కాబట్టే అందర్ని పుట్టించిన దేవుడిని అడిగితేనే న్యాయంగా ఉంటుంది. ఆయనే మన అందరికి ఆమోదయోగ్యమైనదే చెప్పగలడు. అదే "నేను రహస్యమందు పుట్టిన నాడు" (కీర్తన 139:15) క్రీ.పూ. ఇశ్రాయేలీయులను పరిపాలించిన దావీదు మహారాజు దేవుని ఆత్మ ప్రేరేపణతో నా జన్మదినం రహస్యమన్నాడు. ఆయన రహస్యమందు పుట్టాననీ అనడం వాస్తవంగా నమ్మబుద్ధి కావటంలేదు గదా. ఆయన పుట్టిననాడు కనీసం అక్కడ ఓ మంత్రసాని అయినా ఉండి ఉండాలి కదా. అయితే దేవుని ధర్మశాస్త్రమైన బైబిల్ మాత్రం జన్మదిన రహస్యం అని చెబుతుంది. అంటే ఖచ్చితంగా మనుష్యులందరు రహస్యంగానే పుడుతూ ఉండాలి. ఇది ఎలాగో అన్ని కోణాల్లో పరిశీలిద్దాం. మన తల్లిగర్భంలోనుండి బయటకు వచ్చిన దినాన్నే మన పుట్టినరోజు అని అందరం అంటున్నాం. కాని అంతకు మునుపే దాదాపు 9లేదా10 నెలలు తల్లి గర్భంలో ఉన్నాం అనే సంగతి మర్చిపోతున్నాం.

అమ్మ కడుపులోనికి రాకముందు కూడా ఉన్నామా? ఉంటే అమ్మ గర్భంలోనికి ఎప్పుడు, ఎలా వచ్చామని ఆలోచించాలి కదా. తల్లి గర్భంలోనికి రాకమునుపు మన తండ్రిలో, అంతకమునుపు మన తాత ముత్తాతలలో ఉన్నాం. ఏలాగనగా మెల్కిసెదెకు తన పితరున్ని కలుసుకొనినప్పుడు లేవి తన పితరుడైన అబ్రాహాము గర్భములో ఉండెను (హెబ్రి 7:10). అంటే ప్రతి మనిషి తన తాత, ముత్తాతలు, తండ్రి ద్వారా తల్లి గర్భములో ప్రవేశిస్తున్నాడని మన సత్యవేదం చెబుతుంది. అందుకనే నేటి డాక్టర్లనడిగితే ఆడ బిడ్డ పుట్టాలన్నా, మగ బిడ్డ పుట్టాలన్నా నిర్ణయించేది పురుషుడే అని చెబుతున్నారు. అందుకే మన ఇంటిపేరు (సర్‌నేమ్) మన తాతలు, తండ్రులదే ఉంటుంది. అంటే మనం తండ్రిలో నుండి తల్లిలోనికి ప్రవేశించి తల్లి గర్భంలో ఈ శరీరాన్ని లేదా ఒక ఆకారాన్ని సంతరించుకొని దాదాపు 9/10 నెలల తర్వాత బయటి ప్రపంచానికొస్తున్నాం అన్నమాట. తండ్రిలో నుండి విడిపోయి అనగా తండ్రి కనగా తల్లిలోనికి వచ్చి ఆమె అండంతో కలిసి పిండంగా మారిన దినమే మన పుట్టిన దినం. తల్లి గర్భమే మన జన్మస్థలం. మన ఇల్లు, ఆసుపత్రి, ఊరు, ఇండియాకాదు, ఇంగ్లాండూ కాదు, అమెరికా అసలే కాదన్నమాట. ఇది దేవుని మహాజ్ఞానం గనుక దీనినిబట్టి ఆలోచిస్తే మనుషులకు కుల, మత, వర్గ, వర్ణ, భాష, ప్రాంతీయతత్వాలు అస్సలు ఉండకూడదు.

అదే మనుషులందరి జీవగ్రంథమైన బైబిల్ చెప్పిన నగ్న సత్యం. "స్త్రీ తన గర్భమున పుట్టిన బిడ్డను కరుణింపకుండా తన చంటి పిల్లను మరిచునా?" (యెషయా 48:8, 49:1,5,15) అంటే మనం మన తల్లిగర్భాన పుట్టిన దినం రహస్యం. అది అమ్మకు తెలియదు, కన్న నాన్నకు తెలియదు. అమ్మకు సుమారు నెల రోజుల తర్వాత తెలుస్తుంది. అమ్మ చెబితేనే అప్పుడు నాన్నకు తెలుస్తుంది. ఎందుకు తెలియదు? కంప్యూటర్ ద్వారా టెస్ట్‌చేసి స్కానింగ్ ద్వారా డాక్టరు చెబుతాడనుకొని వెళితే ఆ కంప్యూటర్ కూడా ఒక వారం ముందు, వెనుకా (E.D.D) అనగా ఎక్స్‌పెక్టెడ్ డెలివరీడేట్ అని చెబుతుందే తప్ప కరెక్టు తేది చెప్పదు. ఎందుకంటే దేవుడే మనిషి పుట్టిన దినం రహస్యం అన్నాడు కాబట్టి మనిషి ఎన్నటికీ తన జన్మదినాన్ని తెలుసుకోలేడు. మరి మనం ఎంతో ఘనంగా పండుగ చేసుకొంటున్న ఈ దినం కేవలం "డెలివరీడే (Delivery Day)" మాత్రమే, ఇది మహాదేవుడి మహాజ్ఞానం. మన పుట్టిన దినమే రహస్యమైతే మరి దేవుడు, క్రీస్తు పుట్టిన దినాలను గూర్చి వాక్య ప్రకారం మరియు శాస్త్ర ప్రకారం కూడా ఆలోచిస్తే పిచ్చిపడుతుంది.

దేవుడు బైబిల్‌లో మరో అద్భుతమైన మాట చెప్పాడు. మన అమ్మానాన్నలైతే మనల్ని ఈ భూప్రపంచంలోనికి శరీరంతో వచ్చాక అనగా లోకంలోనికి డెలివరీ

అయ్యాకనే చూస్తారుగాని ఆయనైతే తల్లి గర్భంలో పిండముగా ఉండి ఆ తర్వాత ప్రతి దినము మన అవయవ నిర్మాణము జరుగుతున్నప్పటి నుండే చూస్తున్నాడు. "నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూసెను" (కీర్తన 139:16). మానవ నేత్రానికి కనపడని సూక్ష్మ పిండంగా ఉన్నప్పటి నుండి మనలను చూస్తున్న దేవుడు నీవు నేను పెరిగి పెద్దవాడవైన తర్వాత ఎక్కడ తిరుగుతున్నామో, ఏమి చేస్తున్నామో చూడడా? ఎందుకు అంత జాగ్రత్తగా మనలను చూస్తున్నాడను కొంటున్నావు? మనం ఆయన కుమారులము, సాక్షాత్తు ఆయన ఆత్మ స్వరూపమై ఆయనలోని ఒక భాగాలము గనుక. అలాగే ఆయనే మనకు ఒక జీవిత కాలాన్ని ముందే నియమించి ఇక్కడకు పంపుతున్నాడు. "నియమింపబడిన దినములలో ఒకటైనను కాకమునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను" (కీర్తన 139:16). నియమింపబడిన దినములు కాకమునుపే అంటే మనం తల్లిగర్భంలో పెరుగుతున్న దినాలు. నియమింపబడిన దినాలు అనగా మనిషి యొక్క జీవితకాలం. తల్లి గర్భంనుండి ప్రపంచంలోనికి వచ్చిన దినం (Delivery Day) నుండి తిరిగి ప్రపంచాన్ని వదిలి మనం వచ్చిన చోటికి పరదైసుద్వారా పరలోకానికి తిరిగి వెళ్ళడం అనగా మరణదినం. ఇదే ప్రతివారి సమాధి రాయి మీద కనపడే **"జననం-మరణం"** యొక్క వివరణ కదా.

ఇక్కడ మరో అద్భుత విషయం తెలుసా? మన మరణ దినమెప్పుడో కూడా మనకు తెలియదు. అదికూడా సీక్రెట్ అనగా రహస్యమే సుమా. బైబిల్‌లో మనకు అన్ని విషయాలు తెలియజేసిన దేవుడు మన **జన్మదినం - మరణ దినాల** గూర్చి మాత్రము మనకెందుకు తెలియజేయలేదు అని ఆలోచిస్తున్నారు గదూ! మన జన్మకు, ఈ జగత్తుకూ కారకుడు, మన ఆత్మకు భాగము (కీర్తన 16:5) అయిన సర్వేశ్వరుడు, సృష్టికర్త, ఆ పరమాత్ముడైన తండ్రియగు దేవదేవునికి కూడా జనన-మరణాలు లేవు గనుక. మన తండ్రియైన దేవుడు ఆది-అంతం లేనివాడైతే మన ఆత్మకు మాత్రము ఆది-అంతము అనగా చావు-పుట్టుకలు ఉంటాయని భ్రమించడం వెర్రితనమే అవుతుంది. దేవుడు **"ఉన్నవాడు"** గనుక ఆ ఉన్నవాడిలో నుండే పుట్టుకొని వచ్చి కొద్దికాలం ఈ మట్టి శరీరంలో, ప్రస్తుతం ఈ భూమి మీద జీవించుచూ **"ఉన్నవారమే"** మనందరం. ఈ శరీరంలోనికి మన పితరుల ద్వారా రాకముందు దేవుడిలో దేవుడుగానే ఉండేవారం (కీర్తన 90:1). ఈ శరీరాన్ని వదిలినాక కూడా మన క్రియలను బట్టి నరకంలో నిత్యం కాలుతూనో, లేక పరలోకంలో నిత్యం ఆనందంతో జీవిస్తూనో అనగా ఎక్కడో



ఒకచోట తప్పనిసరిగా ఉంటాం. మన అడ్రస్ మాత్రం ఎట్టి పరిస్థితిలో గల్లంతు కాదు. దేవుడు-సృష్టి-మానవ ధర్మం ఇలా అన్ని సంగతులను అద్భుతంగా చెప్పిన బైబిల్ ఈ విషయంలో కూడా సత్యమే చెప్పింది. ఈ నగ్న సత్యాన్ని నమ్మటం - నమ్మకపోవటం అనేది మాత్రం మన ఇష్టానికే వదిలాడు దేవుడు. అందుకే మానవ మట్టిబుర్రతోకాక ఆత్మజ్ఞానంతో ఆలోచిస్తేనే అసలు నిజం తెలుస్తుంది. దేవుడు మన పుట్టుక-చావులను మనకెందుకు రహస్యంగా ఉంచాడో.

శాస్త్రవేత్తలు ఒకవేళ పట్టుబట్టి కృత్రిమ గర్భదారణ ద్వారానో నిరంతరం అబ్జర్వేషన్‌లో ఉంచో పిండముగా రూపొందిన సమయం లేదా ఆ దినంగూర్చి చెప్పగలిగినా కూడా మన జన్మదినం రహస్యమే. ఎందుకంటే దేవుని వాక్య ప్రకారంగా మనం మొదటి మానవుడైన ఆదాము ఈ లోకంలోనికి వచ్చినప్పుడే అతని ద్వారా అందరం ఆనాడే పుట్టాము. ఆదాము నుండే ఈ లోకంలోని అందరు పుట్టారు, ఇంకా పుడుతారు అని కూడా దేవుని సత్యమే చెబుతుంది (అపో.కా. 17:26). ఇంకా ముందుకెళితే దేవుడు ఈ సృష్టికి అనగా మనకంటికి కనబడుతున్న ప్రకృతి లేదా పంచభూతాలు పుట్టకమునుపే అనగా వాటిని దేవుడు కలిగించకమునుపే మనం పరలోకంలో దేవునిలో దేవుడుగా ఉన్నాము (యోబు 38:1-21). మనుషుల పుట్టుక లేదా ప్రారంభం మనిషి కనుక్కోగలిగితే దేవుని ప్రారంభము లేదా ఆది లేక పుట్టుకను కనుక్కొన్నట్లే అవుతుంది. దేవుడు ఆది-అంతము లేని వాడు, చావు-పుట్టుకలు లేక ఉన్నవాడు మాత్రమే. మన శరీరానికి మాత్రమే ప్రారంభం-చావు ఉన్నది. ఆ తర్వాత పునరుత్థానం ఉన్నది. ఆత్మకు చావులేదు. అందుకే సర్వలోకానికెళ్ళి దేవుని రాజ్య సువార్తయైన మహాజ్ఞానాన్ని ప్రకటించమని దేవుడే ఆజ్ఞాపించాడు. దీనిని నమ్ముట నీ వలన అయితే నమ్మువానికి సమస్తము సాధ్యమే.

కాబట్టి ఇన్ని సంగతులు తెలిసిన వారు ఇంకా జన్మదినం - మరణదినాల పేరిట, పండుగలు, జ్ఞాపకార్థాలు, ఉత్సవకాలాల పేరిట దేవుడిచ్చిన ఎంతో విలువైన అతి తక్కువ జీవితకాలాన్ని మరియు సృష్టిని, ధనాన్ని వ్యర్థంచేయకుండా, మనకెందుకు ఈ జన్మనిచ్చాడో అనే ఆ దేవాధి దేవుని సంకల్పాన్ని తెలుసుకొని ఆయన ఆశ, ఆశయాలకనుగుణంగా ఆయన చిత్తాన్ని అనుక్షణం నెరవేరుస్తూ మట్టి లోకంలో మనిషిగా బ్రతికినంత కాలం మనలోని దైవత్వాన్ని ప్రపంచ ప్రజలకు చూపాలి. మనిషి సృష్టించలేని, ఎన్నడూ తెలుసుకోలేని అమూల్యమైన